# “DU has a unique asset in the form of Herbal garden”

## Says IIT Madras Professor Ligy Philip

03.06.2019

ఐఐటి మద్రాసు నుండి ప్రొఫెసర్ “లిజిఫిలిప్” గారు సోమవారం ద్రావిడ విశ్వవిద్యాలయానికి విచ్చేసి వర్శిటీలోని జీవసాంకేతిక శాఖ మరియు రసాయన శాస్త్ర శాఖలను సందర్శించారు. ఆ శాఖలలోని పరిశోధన శాలల సౌకర్యాలు, వసతులు గురించి పరిశోధక విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ శాఖలకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. తర్వాత మూలికా వనాన్ని సందర్శించి అందులోని ఔషద మొక్కల ఉపయోగాల గురించి, వీటిపై జరుగుతున్న పరిశోధనల గురించి తెలుసుకున్నారు. మూలికావనం ద్రావిడ విశ్వవిద్యాలయానికి మంఎచి గుర్తింపు తెచ్చే అంశమని కొనియాడారు. వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య సుధాకర్ యెడ్ల గారిని, వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. పెంచలయ్య గారిని గౌరవపూర్వంకగా కలిసి ద్రావిడ విశ్వవిద్యాలయంలోని బయోటెక్నాలజీ మరియు కెమిస్ట్రీ శాఖలలో జరుగుతున్న పరిశోధనల గురించి ప్రశంసించారు. అదేవిధంగా మూలికావనం గుంరించి ప్రస్తావిస్తూ ఔషద మొక్కలపై విరివిగా పరిశోధనలు జరపాలని కోరారు. ఈ సందర్భంగా ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి మంచి సలహాలు, సూచనలు ఇచ్చినందుకు ఆచార్య ‘లిజిఫిలిప్’ గారికి వర్శిటీ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.





